

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 24 - ఆగష్టు - 2025



# అరుణాచలేశ్వర ఆలయంలో నాయనార్ల మహా మండలాభిషేకం..తరలివచ్చిన వందలాది భక్తులు



**ప్రత్తిపాడు , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
ఆంధ్ర అరుణాచలంగా ప్రసిద్ధి చెందిన మండలంలోని రాచపల్లి అపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయలో శనివారం 63 మంది నాయనార్ల మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. నాయనార్ల విగ్రహాలకు వేద పండితుల మంత్రం మధ్య శాస్త్రవేత్తకంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయంలో 63 మంది నాయనార్లను 45 రోజుల కిందట ప్రతిష్టించడం జరిగింధి మళ్లీ ఆ విగ్రహాలకు ఆలయ వ్యవస్థాపకులు రామానంద స్వామి ఆధ్యాత్మిక ప్రవచనకర్త,నాయనార్ల చిత్రకారిణి అరుణాచలం మాధవి ఆధ్వర్యంలో కన్నుల పండుగ నిర్వహించారు. 63 మంది నాయనాల విగ్రహాలతో పాటు, శ్రీ దక్షిణామూర్తి,శ్రీ లక్ష్మీ హయాగ్రీవులు, శ్రీ సూర్య భగవానుడు, శ్రీ కాలభైరవ స్వామి,శ్రీ భరతమాత, గంగామాతలకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వాయిద్య విద్వాంసుల మంగళ వాయిద్యాలు మధ్య 63 మంది నాయనార్లకు పల్లకి సేవలు నిర్వహించారు. మహా శివ భక్తులు 63 మంది నాయనార్ల అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త అరుణాచల మాధవి చెప్పారు మహా మండలాభిషేకం అనంతరం నిర్వహించిన ఆధ్యాత్మిక సభకు ఆలయ వ్యవస్థాపకులు రామానంద స్వామి అధ్యక్షుడు వహించారు ఈ ఆధ్యాత్మిక సదస్సులో అరుణాచలం మాధవి మాట్లాడుతూ నాయనార్లు ప్రాణప్రదంగా ఆరాధించి శివానుగ్రహం పొందాలని అటువంటి నాయనార్లు తమిళనాడులోని అనేక శివాలయాల్లో కొలువై తమిళుల పూజలు అందుకుంటున్నారని చెప్పారు. నాయనార్లు ఎక్కడ పూజలు అందుకుంటే అక్కడ అక్కడి ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని అటువంటి నాయనార్లను తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా రాచపల్లి అరుణాచల అరుణాచలేశ్వర ఆలయంలో 45 రోజులు కిందట ప్రతిష్టించడం జరిగిందని చెప్పారు. ఈ ఏర్పాటుతో ఆంధ్ర అరుణాచలంగా ఖ్యాతి పొందుతున్న రాచపల్లి అరుణాచలేశ్వర ఆలయం ప్రదేశం ఎంతో పవిత్రతను సంతరింప చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల అనంతరం అరుణాచల మాధవి తల్లిదండ్రులతో పాటు తమిళనాడు చెందిన పలువురుని ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు భారీ అన్నదానాన్ని నిర్వహించరు.

# కూటమి శ్రేణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
జనసేన,తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉ ంటానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలంలోని వక్కలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, అంబాజీపేట మండల రజక సంఘం అధ్యక్షుడు నేదునూరి కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పుట్టినరోజు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జివిఎస్ఎన్ మాట్లాడుతూ కూటమి శ్రేణుల సంతోషంలో భాగం అవుతానని, సమస్యలు ఎదురైతే పరిష్కార దిశగా ఆలోచన చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైపాల తాతాజీ, అధికారపు బాబ్జి, ఓలేటి వెంకట్రావు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ- ఆంధ్ర ,స్వచ్ఛ దివాస్ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ



**ప్రత్తిపాడు , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అంటువ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని సర్పంచ్ బెందుకుర్తి సుశీల అబ్బాయి పేర్కొన్నారు. శనివారం మండలంలో ధర్మవరం గ్రామంలో శనివారం ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో భాగంగా అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషిత ఆహారాన్ని తీసుకోకూడదని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,దోమల నుంచి రక్షణ పొందడం,మరియు ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసు కోవా లన్నారు. కార్యక్రమంలో భాగంగా డ్రైన్లు సుబ్రం చేయుట, దోమల మందు పిచికారి తదితర కార్యక్రమములు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ సుబ్బ లక్ష్మి, ధర్మవరం పిఏసిఎస్ అధ్యక్షులు దాసం శేషారావు, కూటమి నాయకులు బొల్లు కొండబాబు,దాట్ల అప్పన్న బాబు, డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథం, పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు,వార్డు సభ్యులు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు విరాళం




**ఆత్రేయపురం , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి,గోపాల స్వామి వారి ఆలయానికి శనివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివార్ని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాలను స్వీకరించారు. హన్మకొండ చెందిన తేజావత్ నిఖిల్ కుటుంబ సభ్యులు శ్రీ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు నిమిత్తం రూ.10,010లు, గుంటూరు జిల్లా, కాకుమాను మండలం, కొండపాటూరు గ్రామ చెందిన రావిపూడి వెంకట సుబ్బారావు సుశీల దంపతులు శ్రీ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు నిమిత్తం రూ.10,116లు, రాజమహేంద్రవరం చెందిన చింతా శ్రీనివాసరెడ్డి, కనకదుర్గ దంపతులు శ్రీ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు నిమిత్తం రూ.11,106లు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం,ప్రసాదాలను అందజేశారు.

# ఆదిత్యలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు



**గండేపల్లి , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నందు ఇన్స్టిట్యూట్ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఐఈటీఈ) స్టూడెంట్ ఫోరమ్ అద్వర్యం లో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీ పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించబడ్డాయి. “ఆర్యభట్ట నుండి గగనయాన్ వరకు ప్రాచీన జ్ఞానం నుండి అనంత అవకాశాల వరకు” అనే అంశంపై విద్యార్థులు సృజ నాత్మకతను ప్రదర్శించారు. మొత్తం 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్, జ్ఞాపిక బహుకరించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరూ అదనంగా సెంట్రల్ లైబ్రరీలో ఎన్.డి. ఎల్.ఐ క్లబ్ ద్వారా మరొక ప్రత్యేక సర్టిఫికేట్ పొందారు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్సిటీ డైరెక్టర్ డా ఎం శ్రీనివాస రెడ్డి అంతరిక్ష దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాన్ని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఆదిరెడ్డి రమేష్ విభాగ అధిపతి డా గమిని శ్రీదేవి, డీన్ ఐక్యూఏసి డా జి రామకృష్ణ, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా దన్నిన కిషోర్, కోఆర్డినేటర్లు పోతురాజు, ఎస్ జగదీశ్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి : పిహెచ్సీ వైద్యులు నాగ శ్రీనివాస్



**అంబాజీపేట , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె.ఎన్.శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్వో బి. అప్పారావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, టైపాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు వస్తాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతకుముందు స్వచ్ఛఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పీహెచ్సీలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ భూలక్ష్మి, కిమ్స్ హౌస్ సర్జన్స్, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు ప్రతీ ఒక్కరు పాటించాలి : ఆర్టీవో శ్రీనివాస్

**- అంబాజీపేటలో రోడ్డు,ఫుడ్ సేఫ్టీ పై అవగాహన ర్యాలీ**



**అంబాజీపేట , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
రహదారులపై వాహనాలు నడిపే సమయంలో భద్రతా ప్రమాణాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు పాటించని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధికారి డి.శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో కోనసీమ కన్స్యూమర్ ఫెడరేషన్ (కోకోఫెడ్) చైర్మన్ అరిగెల బలరామమూర్తి ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ హైస్కూల్లో రోడ్డు, ఫుడ్ సేఫ్టీలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో శ్రీనివాస్ మాట్లాడుతూ మైనర్లకు మోటార్ బైక్ లు ఇస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వారి తండ్రిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారంతా తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,వాహనాలకు సంబందిత రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. లేని పక్షంలో సీజ్ చేస్తామన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలను కోరి తెచ్చుకుంటున్నారన్నారు. అలాంటి వారిపై జరిమానా విధిస్తున్నామన్నారు. హెల్మెట్, లైసెన్స్ లేకుండా మైనర్స్ ఒకే వాహనంపై ముగ్గురు వెళుతూ సెల్ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాలు తెచ్చుకోవద్దని శ్రీనివాస్ సూచించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.ఉదయ్ భాస్కర్, జిల్లా ఫుడ్ ఇనస్పెక్టర్ వై.రామయ్యలు మాట్లాడుతూ ఆరుబయట దుకాణాలు,తోపుడు బళ్లపై విక్రయించే నిల్వ ఆహారం, దుమ్ము–ధూళి పట్టిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యం పాడవుతుందన్నారు. ఆహారం తీసుకునే విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. జంక్,పాస్ట్ఫుడ్,బ్యాకరీలలో విక్రయించే పదార్థాలు తినడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని, వాటికి స్వస్తి చెప్పాలన్నారు. ఇంటిలో వండిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం రోడ్డు,ఫుడ్ సేఫ్టీ పై అవగాహన ర్యాలీని విద్యార్థులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి,ఎస్సై కె.చిరంజీవి, హెచ్ఎం కడలి సాయిరామ్, డీసీపీసీ సభ్యులు బి.వి.వి.సత్యనారాయణ, ఎ.అమరేశ్వరరావు,ఎం.శ్రీనివాస నగేష్, నేలపూడి నాగభూషణం, పితాని త్రిమూర్తులు,నక్కా భాస్కరరావు,పోలమూరి వెంకట్,నాగాబత్తుల సుబ్బారావు, వీరా సతీష్, ఎన్ఎస్ఎన్.వర్మ, ఉపాధ్యాయులు బెహరా మూర్తి, పిడి కె.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అప్పనపల్లి కాజ్వే ను ఆధునీకరించండి



**మామిడికుదురు , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
అప్పనపల్లి కాజ్వేను ఆధునీకరించి ముంపు నుంచి శాశ్వత పరిష్కారం కలిగించాలని పి.గన్నవరం నియోజక వర్గం వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

ఆయన శనివారం ముంపు బారిన పడిన అప్పనపల్లి కాజ్వే,పాశర్లపూడిలంక లోని శ్రీరామ్ పేట లను పార్టీ శ్రేణులతో కలసి పరిశీలించారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల బాధితులను ప్రభుత్వం వెంటనే నిత్యావసరాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

పశుగ్రాసం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వారికి పశుగ్రాసంతో పాటు దాణాను పంపిణీ చేసి ఆదుకోవాలన్నారు. పార్టీ నాయకులు తోరం గౌతమ్,నెల్లి దుర్గా ప్రసాద్, తులా గోపాలకృష్ణ,మట్టపర్తి శివ,పోలమూరి గోపాల్,వాసంశెట్టి రామకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త,ఇమామ్ హసన్ లకు ఘన నివాళి



**మామిడికుదురు , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త )**
ఇస్లాం మత వ్యవస్థాపకులు మొహమ్మద్ ప్రవక్త ఆయన మనువడు ఇమామ్ హసన్ లకు నగరం, మామిడికుదురు గ్రామాలలోని ముస్లింలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని నగరం లోని బడేబీబీ పంజాలో పంజాలో శుక్రవారం రాత్రి మజ్లిస్ జరిగింది. అనంతరం గుమ్మ టాలను తీసి మాతం చేస్తూ గ్రామంలో ఊరేగించారు. శనివారం మధ్యాహ్నం మరలా గుమ్మటాలను తీసి మామిడికుదురు నుండి మర్సియా ఆలపిస్తూ బడేబీబీ పంజాకు తీసుకుని వచ్చారు. మర్సియాను సర్కిల్ ఫర్హత్ అలీబేగ్, రిజ్వానుల్ హసన్, మీర్జా,అమల్దార్ అబ్బాస్ లు ఆలపించారు. పంజాలో షహాదత్ మజ్లిస్ జరిగింది. ఈ మజ్లిస్ లో మౌలానా సయ్యద్ అంజత్ అలీ జైదీ సాదీ అరేబియా లోని మదీనా పట్టణంలో మొహమ్మద్ ప్రవక్త,ఇమామ్ హసన్ లు వీరమరణం పొందిన సంఘటనలను భక్తులకు వివరించారు. భక్తులు కన్నీటి పర్యంత మయ్యారు. పంజా నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# స్వచ్ఛ-ఆంధ్ర స్వర్ణ-ఆంధ్రాయే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు



**కోనసీమ బ్యూరో**
**( కొత్తపేట) , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా (మూడవ శనివారం) కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి కుడుపూడి రామలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ నివాస గృహాల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మురుగునీరు నిలవలేకుండా చూసుకోవాలని వెంకటేశ్వరరావు సూచించారు. మురుగు కాలువలో పేరుకుపోయిన దోమల నివారణకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షించారు. ప్రధాన కోడలలో ర్యాలీ నిర్వహించి , దోమలు ఉండే ప్రాంతంలో దోమల నివారణకు దోమలమందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు వెంకటేశ్వరరావు, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేయక సేవలకు ఇక్కట్లు

**రౌతులపూడి , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
రౌతులపూడి తాసిల్దార్ కార్యాలయంలో గత వారం రోజుల నుండి కంప్యూటర్లు, ప్రింటర్లు పని చేయక రెవెన్యూ సేవలు అందటం లేదు. దీంతో రైతులు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. అన్నదాత సుఖీభవ అందని రైతులు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన కంప్యూటర్ సేవలు అందుబాటులో లేక పోవడంతో పలువురు అసహనం వ్యక్తం చేశారు. ఈనెల 13న ఏర్పడిన తుఫాను ప్రభావానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పై పడిన పిడుగు ప్రమాదానికి తాసిల్దార్ కార్యాలయం నకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయింది. దీంతో కార్యాలయంలోని నాలుగు కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, వీడియో కాన్ఫరెన్స్ సిస్టం, 5ఫాన్లు, ఇన్వర్టర్ కాలిపోయినవని ఆఫీస్ వర్గాలు తెలిపారు. అందువలన సేవలు అందించని పరిస్థితి ఉందంటున్నారు.

# పరిసరాలు పరిశుభ్రత తోనే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం




**ఆత్రేయపురం , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
గ్రామీణ, ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన పెంచి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని జడ్పీటీసీ సభ్యులు బోనం సాయిబాబా పిలుపునిచ్చారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో “స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ” ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ కొడమంచిలి లక్ష్మి, డివిజనల్ డవలప్ మెంట్ అధికారి, టి. రాజేశ్వరరావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, జడ్పిటిసి బోణం సాయిబాబా, డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు, పంచాయితీ కార్యదర్శి. జె.సాయిరాం రెడ్డి పాల్గొనారు. ఈ సందర్భంగా జెడ్.పి. టి.సి. సభ్యులు సాయిబాబా మాట్లాడుతూ ప్రతి గ్రామం లోనూ స్వచ్ఛత, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. డివిజనల్ డవలప్ మెంట్ అధికారి, టి.ఆర్.రాజేశ్వరరావు మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ్యం వస్తుందని, ప్రతి వ్యక్తి బాధ్యతగా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమాజం మొత్తం కలిసి కృషి చేస్తేనే రాష్ట్రం నిజమైన “స్వర్ణ ఆంధ్ర”గా మారుతుందని తెలియజేశారు..ఎంపిడిఓ. బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ గ్రామంలోని పలు దుకాణాలలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని వ్యాపారులకు సూచనలు చేశారు. అదేవిధంగా, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై అవగాహన కల్పించారు. పాఠశాలలలో విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో ద్వారా సరైన విధంగా చేతులు కడుక్కోవడం (హ్యాండ్ వాష్) ఎంత ముఖ్యమో వివరించారు.

చేతులు శుభ్రంగా కడుక్కో వడం ద్వారా వ్యాధుల నుండి రక్షణ పొంద వచ్చని, ఆరోగ్యకరమైన అలవాట్లు చిన్న వయసు లోనే పెంపొందించు కోవాలని. విద్యార్థులకు సూచించారు .స్వచ్ఛమైన వాతా వరణం, ఆరోగ్యకరమైన జీవనం, పర్యావరణ పరిరక్షణ ఇవే ఈ కార్యక్రమం ప్రధాన సందేశాలు గా నిలిచాయని తెలిపారు. ఈ కార్యాక్రమములో గ్రామ సచివాలయ సిబ్బంది. విద్యార్ధిని విద్యార్థు లు, అంగన్ వాడీ సిబ్బంది. హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లి క్షేత్రానికి జన నీరాజనం..
# స్వామివారి ఒక్కరోజు ఆదాయం రూ 60.16 లక్షలు

- ద్వారాల వెడల్పుతో అరగంట లోపే భక్తులకు దర్శనం
- రానున్న రోజులలో భక్తుల మరిన్ని సౌకర్యాలు
- దేవస్థానం డిప్యూటీ కమిషనర్, ఈఓ,నల్లం సూర్య చక్రధర్ రావు



**ఆత్రేయపురం , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లలో భక్తులకు త్రాగునీరు చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు, వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా బ్యాటరీ కార్లలో పార్కింగ్ నుండి గుడి వరకు వెళ్లే సదుపాయం, మెడికల్ క్యాంపులు తదితర సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బంది తలెత్తకుండా సదరు ఏర్పాట్లన్నీ దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు మాట్లాడుతూ ద్వారాలను వెడల్పు చేయడం వల్ల నేరుగా నాలుగు లైన్ల ద్వారా దర్శనం భక్తులకు లభించిందని రూ. 1116ల టిక్కెట్ కొనుగోలు చేసిన భక్తులకు పది నిమిషాల్లోనూ, రూ. 200ల టిక్కెట్ కొనుగోలు చేసిన భక్తులకు అరగంటలోనూ దర్శనం పూర్తయిందని తెలిపారు. స్వామి వారి దర్శనం చేసుకున్న భక్తులందరూ సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన అన్నారు. సుమారు 70వేలు మందికి పైగా భక్తులు రావడం జరిగిందని, వివిధ సేవలు నుంచి స్వామి వారికి రూ. 60,16,261 లక్షల ఆదాయం లభించిందని తెలిపారు.



సాయంత్రం వచ్చిన భక్తులకు ఉచిత పులిహోర పంపిణీ చేశారు. సాయంత్రం జరిగిన మొగలుత్తూరు వాస్తవ్యులు ఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రవచనం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు పర్యవేక్షణ లో సూపెరడెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్, వై, శ్రీనివాస్, నారాయణ, నందీశ్వరుడు, వర్మ, రాజబాబు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మంచినీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా : బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి

**రౌతులపూడి , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని బలరాంపురం ఎస్సీ కాలనీలో గత వారం రోజుల నుండి ఉన్న మంచినీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని కాకినాడ జిల్లా బిజెపి పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన బలరాంపురం విచ్చేసి ఎస్సీ కాలనీలో పర్యటించారు. మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయనకు వెల్లడించారు. పంచాయతీ కోనేరులో అనధికారికంగా వేసిన చేపలు మృత్యువాత పడ్డాయి. దీంతో ఆ నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతుం దన్నారు. కోనేరును ఆనుకొని ఉన్న బావి నీరు కలుషితమైం దన్నారు. ఎస్సీ కాలనీలో మంచినీటి ట్యాంక్ సౌకర్యం కూడా లేదన్నారు. కాలనీ అంతటికీ బహిరంగ టాప్ ఒకటే ఉందని వారు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. దీనిపై ఆందోళన చేసామని కోనేరులో కలుషితమైన నీటిని బయటకు తోడుటకు పెద్దలు అంగీకరించారన్నారు. నీటి తోడకాని నత్త నడకగా సాగిస్తున్నారని వారు వాపోయారు. పంచాయతీ కార్యదర్శి గానీ, మండల అధికారులు గాని విచ్చేసి పరిశీలించలేదన్నారు. నేటికీ మంచినీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమస్యను విన్న తర్వాత కలుషితమైన కోనేరును, చెంతనే ఉన్న బావిని మరియు బావికి సొంతంగా వేసుకున్న సిమెంట్ రహదారిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 26న కాకినాడ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ పర్యటిస్తారని మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత నెల 27 నుండి రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి సారధ్యం



కార్యక్రమం పేరుతో రాష్ట్ర అధ్యక్షులు పర్యటిస్తున్నారన్నారు. కార్యకర్తలు, ప్రముఖులను ఆయన కలుస్తారన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహిస్తారన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు స్థానిక సమస్యలు పరిష్కరించే దిశగా ఉండాలన్నారు. ముందుగా గ్రామంలో అనారోగ్యంతోఉన్న అనుముల శ్రీనివాసు( కోపరేటివ్ మాజీ సీఈవో ) ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కందా బ్రహ్మదేవుడు కుమారుడు మృతి చెందారు. ఆయన ఇంటికి వెళ్లి కుమారుడు మృతి చెందిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం వల్ల మృతి చెందినట్లు వారు తెలిపారు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు లవుడు శ్రీనివాస్, మాని వెల్తీ వెంకట రమణ, దాసరి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా డాక్టర్ సుగుణారెడ్డి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 20వ తేదీన నయనతారలో జరిగిన ఆలిండియా ఫెన్సింగ్ అసోసియేషన్ కు ఎన్నికలు నిర్వహించగా ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా పలు రాష్ట్రాల ఫెన్సింగ్ ప్రతినిధులు ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొనగా డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి ని ఏకగ్రీవంగా ఆల్ ఇండియా ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫెన్సింగ్ జాతీయ స్థాయిలో మంచి స్థానంలో నిలిచేలా తన వంతు కృషి నిరంతరం చేస్తానని తనపై ఉన్న నమ్మకంతో ఇంతటి బృహత్తర బాధ్యత అప్పగించినందుకు తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పదవిని అందుకున్నం దుకు డాక్టర్ సుగుణారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా పర్యటన విజయవంతం చేయాలి : కాకినాడ పార్లమెంటరీ కన్వీనర్ రంబాల

**కాకినాడ రూరల్ , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలని కాకినాడ బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వాకలపూడి లోనిర్వహించిన సమావేశంలో కార్యక్రమంలో రంబాల వెంకటేశ్వర రావు, బొలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు పర్యటనకు కాకినాడ రూరల్ అసెంబ్లీ లో బూత్ స్థాయి నుండి శక్తి కేంద్రం ఆ పై స్థాయి కార్యకర్తలు నాయకులు అందరూ తరలిరావాలని ,కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ విజయవంతంగా పరిపాలన సాగిస్తున్నారని ,అదేవిధంగా రాష్ట్రంలో



పివిఎన్ మాధవ్ సారథ్యంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు మనందరి కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పితాని లీలావతి, మండల అధ్యక్షులు నందూరి సత్తిబాబు, కరప మండల అధ్యక్షులు ఎర్రం నీడి పద్మావతి ,రూరల్ టు అధ్యక్షులు బల్ల సుధాకర్ ,అనపర్తి వెంకటేష్ ,సలాది అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు పాలికి శివ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రనే లక్ష్యం

## - పెద్దాపురం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
భావితరాల భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రనే లక్ష్యమని స్వర్ణాంధ్ర కావాలంటే ఆలోచనా విధానం మారాలని పెద్దాపురం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. గత ఏడు నెలలుగా 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' చేస్తున్నామని, స్వర్ణాంధ్ర కావాలంటే ఆలోచనా విధానం మారాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అంటువ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది.. కాని చెత్త మాత్రం తీయలేదని అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారని, సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నామని ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక అన్నారు. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలని చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో ఆలోచిస్తున్నాం. ఈ వేస్ట్ ను రీసైక్లింగ్ కుఉ పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. ఈ ప్రపంచంలో ఏది వృధా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు అని చంద్రబాబు అన్నారు. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రికి హామీ ఇస్తున్నానని, నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు జమ చేస్తున్నాం .40 వేల హెయిర్ కటింగ్ సెలూన్ లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం .ఉచిత బస్సుతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని చెప్పారు. పోలవరాన్ని పూర్తిచేసి 2027లో జాతికి అంకితం చేస్తాం. రాజధాని అమరావతి రూపురేఖలు మారుస్తున్నామనీ పి-4 ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నాం, పేద వాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతీసేలా విష ప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం..వాళ్లది క్రిమినల్ రాజకీయం సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మెజిక్ డ్రైన్ ను పరిశీలించిన సీఎం చంద్రబాబు. హెలిప్యాడ్ నుంచి బయలుదేరిన చంద్రబాబు స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పెద్దాపురం 10వ వార్డు దొరయ్యపేటలో ఏర్పాటు చేసిన మెజిక్ డ్రైన్ ను పరిశీలించారు. శానిటేషన్ సెక్రెటరీ ఎం. దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా మెజిక్




డ్రైన్ ఉపయోగాలు, ఖర్చు వంటి వివరాలను సీఎం చంద్రబాబు నాయుడుకి వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు వర్రె భవాని, వర్రె దుర్గాప్రసాద్, తాతపూడి నాగేశ్వరరావు, శివకోటి నాగేశ్వరరావులతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు. చెత్తకు బదులుగా నిత్యావసరాల సరుకులు, కిరాణా సరుకులు అందించే స్వచ్ఛా రథాలను పరిశీలించారు. అక్కడ నుంచి కుమ్మరి పేట నుంచి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛా ర్యాలిని ఆయన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించారు. సీఎం చంద్రబాబు అక్కడ నుంచి ప్రజా వేదిక వద్దకు చేరుకున్నారు. అంతకు ముందు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన వారిలో కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, కార్మిక శాఖ మంత్రి వి.సుభాష్, స్థానిక శాసన సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ లోక్‌సభ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడజిల్లా స్పెషల్ ఆఫీసర్ జి. వీరపాండ్యాన్, జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. బిందు మాధవ్, ప్రభుత్వ విప్ లు తుని ఎమ్మెల్యేలు యనమల దివ్య, ముమ్మిడివరం ఎమ్మెల్యే డి.సుబ్బరాజు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, కర్రీ పద్మశ్రీ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ప్రత్తిపాడు ఎమ్మెల్యే వి.సత్యా ప్రభ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అనపర్తి





ఎమ్మెల్యే ఎన్. రామకృష్ణ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ టి.సుధీర్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మాజీ మంత్రి చిక్కలరామచంద్రరావు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరి బాబు రాజు తదితరులు ఉన్నారు.

## సీఎం చంద్రబాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్,ఆగష్టు 23,(ప్రభాతవార్త )**
పెద్దాపురంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సభకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కాకినాడ రూరల్ శాసనసభ్యుడు పంతం నానాజీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వర్షాకాలం కావడంతో నియోజకవర్గంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఎమ్మెల్యే నానాజీకి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 పథకం అమలు తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రజల భాగస్వామ్యం తోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం : ఎంపీడీవో లక్ష్మిరెడ్డి

**శంఖవరం , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
ప్రజల భాగస్వామ్యం తోనే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధ్యమని శంకవరం ఎంపీ డి ఓ లక్ష్మీ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన శంకవరంలో శనివారం స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ శనివారం బదులు 4వ శనివారం నిర్వహిస్తున్నట్లు, ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చెతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకో గలమన్నారు. అలాగే ప్రజల్లో ఈ-వ్యర్థాలపై (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) అవగాహన కల్పించాలన్న ఈ-వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో తొలగించేందుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తమ ఇళ్లలో పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇంట్లో ఉంచుకోవడం ద్వారా లేదా విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వల్ల వాయుకాలుష్యం పెరుగుతుందని అన్నారు. ఈఓపిఆర్‌డి నాగలక్ష్మి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిగమించేందుకు ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

## వాడపల్లి 'వెంకన్న'భక్తులకు దర్శనం మరింత సులభతరం

- ద్వారాలు వెడల్పు, నాలుగు ప్రత్యేక క్యూ లైన్లు.
- సంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు..ఆర్డీఓపి. శ్రీకర్

**ఆత్రేయపురం , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనం భక్తులకు మరింత సులభతరమయిందని కొత్తపేట ఆర్డీఓ పి, శ్రీకర్ అన్నారు. శనివారం అయన కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివార్ని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ఉప కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రదరరావు, అర్చకులు ఆలయ మర్యాదలతో





స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించగా ఈఓ, చక్రదరరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీకర్ మీడియా తో మాట్లాడుతూ గతంలో భక్తుల దర్శనాలు ఐదారు గంటల సమయం పట్టేదని డిప్యూటీ కమీషనర్, నల్లం చక్రదరరావు కృషితో ఈ రోజు వచ్చిన భక్తులకు ద్వారాలు వెడల్పు చేసి నాలుగు ప్రత్యేక క్యూ లైన్ లు ఏర్పాటు చేయడంతో రూ,10116ల క్యూలైన్ వారికి పది, పదిహేను నిముషాలు, రూ, 200లు క్యూ లైన్ వారికి 20నిముషాలు, రూ, 50లు క్యూ లైన్ భక్తులకు గంట లోపు దర్శనం అవడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ టి, రాజేశ్వరరావు, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులోమండల సర్వ సభ్య సమావేశం..ప్రోటోకాల్ ను పాటించడం లేదంటూ ఎంపీటీసీల ఆగ్రహం

**ప్రత్తిపాడు , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను ఆహ్వానించకుండా విస్మరించి అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో పలువురు ఎంపిటిసిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో శరభవరం, చిన్న శంకర్లపూడి ఎంపీటీసీ సభ్యులు పిల్ల కొండలరావు, అమరాది కాశీ జగన్నాథం తదితరులు సమావేశంలో ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎంపీపీ సుధాకర్ ,ఎంపీడీవో కుమార్ బాబు స్పందిస్తూ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతి నిధులను తప్పనిసరిగా గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కొన్ని గ్రామాల్లో మేట్లతోనే పనులు నిర్వహిస్తున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పలు గ్రామాల్లో పనులు నిలిపివేశారన్నారు .అలాగే



తాగునీటి పథకాలు, రహదారులు,వ్యవసాయ, విద్యుత్ తదితర సమస్యలను పాలకమండలి సభ్యులు సమావేశ జూనియర్ క దృష్టికి తెచ్చారు. పి ఆర్ జేఈ సత్య ప్రకాష్ ,ఆర్డబ్ల్యూఎస్ జెయి సుబ్బలక్ష్మి,ఎపిఓ కుమారస్వామి ,వ్యవసాయ అధికారి జోకా అమృత తదితర అధికారులు ప్రసంగించారు. అలాగే ధర్మవరం గ్రామంలో బైపాస్ ను ఆనుకుని ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మిం చారంటూ ఎంపిటిసి జువ్వల సుజాత బాబులు ఎంపీపీ ఎంపీపీ సుధాకర్ ఎంపీడీవో కుమార్ బాబులకు వింత పత్రం అందిస్తారు. సమావేశం లో ఒమ్మంగి సొసైటీ అధ్యక్షుడు సత్యంశెట్టి సీతారాం, సర్పంచులు నడిగట్ల త్రిమూర్తులు,రొంగల నాగేశ్వరావు, గోనగాల అప్పలరాజు ,తట్టవర్తి సుబ్బారావు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు ఉన్నారు.

## స్వమిత్వ సర్వేను పరిశీలించిన అధికారులు

**ఆత్రేయపురం , ఆగష్టు 23 , ( ప్రభాతవార్త ) :**
స్వమిత్వ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆత్రేయపురం మండల పరిధి అంకంపాలెం గ్రామంలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి టి. రాజేశ్వరరావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, పంచాయితీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. శనివారం స్వమిత్వ సర్వేను పరిశీలించారు. ఈ పరిశీలనలో డిప్యూటి ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు పంచాయితీ కార్యదర్శి, కె.ఎస్.ఎన్.మూర్తి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps